26-6-87

# ఫలించిన దానిమ్మ పంట

కళ్యాణదుర్గం, జూన్ 25(టెలిన్యూస్): కళ్యాణదుర్గం మండలంలోని దొడగట్ట గ్రామంలో ఒక అభ్యుదయ రైతు గణేష్ దానిమ్మ పంట అత్యధికంగా దిగుబడి వచ్చినట్లు తెలిసి తీవ్ర వర్షాభావ పరిస్థితి ఉండి అన్ని రకాల పంటల తోటలకు అనుకూల వాతావరణం కలిగిఉండి పై రెండు కారణాలవల్ల ఇంతకు ముందున్న ద్రాక్ష, చీనీ తోటలు ఏ మాత్రం నీటికొరతను తట్టుకోలేని జాతులు కనుక నీటి ఎద్దడికి ఎండిపోయి కొన్నిసందర్భాలలోతక్కువ నీటి కొరత కారణంగా పంట నష్టపోయి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నప్పుడు గత సంవత్సరం రైతులకు ద్రాక్ష సలహాదారులుగా ఉన్న పి.సుధాకరరావుచే పరిచయం చేయబడిన గణేష్ దానిమ్మ రకాన్ని అందరికన్నా ముందు నాటిన ఎస్.వెంకటేశులు అనే అభ్యుదయ రైతు దొడగట్టలోని తన సొంతపొలంలో 2.50 ఎకరాలలో గత సంవత్సరం నాటి విశేషమైన పంట పండించటమేకాక దేశం మొత్తంలో కూడా గర్వించదగ్గరంగు(నాణ్యత) కల పంట సంవత్సరం వెళ్లకే మంచి దిగుబడి సాధించి ఎంతో ప్రజాభిమానం పొందిన దానిమ్మ రైతులకు మార్గదర్శకంగా నిలబడినారు.